**International Journal of Academic Research**
P-ISSN: 2348-7666: Impact Factor: 6.023
Homepage: https://www.ijar.org.in/
Volume-12, Issue-3, July-Sep-2025
This work is licensed under a Creative Commons Attribution 4.0 International License [CC BY 4.0]

**Research Article**

# తాపీ ధర్మారావుగారి 'దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?' -పరామర్శ

**బంటు ప్రసాదరావు**

ఆంధ్రోపన్యాసకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వీరఘట్టం, పార్వతీపురం మన్యం జిల్లా

## వ్యాస సంగ్రహం:

ప్రముఖ రచయిత తాపీ ధర్మారావు రచించిన 'దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?'అనే ఈ గ్రంథం భారతీయ శిల్పకళలోని ఒక విశిష్ట అంశాన్ని విశ్లేషిస్తుంది. పురాతన గుళ్లపై కనిపించే శృంగార భంగిమలకు గల సామాజిక, చారిత్రక మరియు మతపరమైన కారణాలను ఇందులో తర్కబద్ధంగా వివరించారు. సమాజంలో నెలకొన్న అపోహలను తొలగిస్తూ, ఆ నాటి కళాకారుల మనస్తత్వాన్ని, సంప్రదాయాలను ఈ గ్రంథం లోతుగా చర్చిస్తుంది. కేవలం అశ్లీలతగా చూడకుండా, ఆ బొమ్మల వెనుక ఉన్న తాత్విక కోణాన్నిపాఠకులకు పరిచయం చేయడం ఈ ఈ గ్రంథంలోని ముఖ్య ఉద్దేశం. భారతీయ సంస్కృతి మరియు ఆలయ నిర్మాణ శాస్త్రంపై ఆసక్తి ఉన్నవారికి ఇది ఒక ప్రామాణికమైన వనరుగా నిలుస్తుంది. ఈ గ్రంథం తెలుగు సాహిత్యంలో మరియు సామాజిక పరిశోధనలో అత్యంత ప్రాముఖ్యత కలిగినది. దేవాలయాల గోడలపై ఉండే శృంగార శిల్పాలను కేవలం అసభ్యతగా చూడకుండా, వాటి వెనుక ఉన్న కారణాలను శాస్త్రీయంగా విశ్లేషిస్తుంది. దేవాలయాలపై ఇటువంటి బొమ్మలు ఉండటం వల్ల పిడుగులు పడవని లేదా ఇవి భక్తుల ఇంద్రియ నిగ్రహాన్ని పరీక్షించడానికి పెట్టారని ప్రచారంలో ఉన్న వివిధ నమ్మకాలను పరిశీలించి, వాటిలోని యదార్థాలను వెలికితీసే ప్రయత్నం ఈ గ్రంథంలో జరిగింది. సాధారణంగా సమాజంలో చర్చించడానికి సంకోచించే ఇటువంటి సున్నితమైన అంశాన్ని ఒక పరిశోధనా వస్తువుగా స్వీకరించి, ధైర్యంగా విశ్లేషించిన తొలి తెలుగు గ్రంథాలలో ఇది ఒకటిగా నిలిచింది. కాబట్టి ఈ గ్రంథంలోని విషయాలను పరామర్శిస్తూ రాసినదే ఈ పరిశోధన వ్యాసం.

## కీలకపదాలు:

మిథునం, దేవాలయాలు, ఇంద్రియ నిగ్రహం, పురుష కళ, వజ్రయానం, మహాసుఖం, బౌద్ధమతం, కాపాలిక, కాలాముఖ, పాశుపత శాఖలు మొదలైనవి.

## కవి పరిచయం:

తాతాజీ గారి అసలు పేరు బండారు ధర్మారావు నాయుడు. ఈయన పూర్వీకులు సైన్యంలో పనిచేశారు. బండారు వంశంలోని లక్ష్మన్న అనే వ్యక్తి సైనికోద్యోగం నుండి తిరిగి వచ్చి తాపీపనిలో స్థిరపడ్డాడు. అందరూ ఆయనను తాపీ లక్ష్మయ్య అని పిలుస్తూ ఉండేవారు. ఆయనకు ఒక కొడుకు. లక్ష్మయ్యకి అప్పన్న అని మనవడు పుట్టాక కొడుకు, కోడలు ఇద్దరూ మరణించారు. దాంతో అప్పన్న శ్రీకాకుళంలో లక్ష్మన్న దగ్గరే పెరిగాడు. లక్ష్మన్నకు మనవడిని బాగా చదివించాలనే కోరిక. కానీ అప్పన్నకు అయిదు సంవత్సరాల వయసులోనే లక్ష్మన్న కూడా మరణించాడు. దాంతో అప్పన్న పోషణ భారమంతా లక్ష్మయ్య భార్యమీద పడింది. అప్పన్నను బళ్ళో చేర్చినపుడు తాపీ లక్ష్మయ్య మనవడు అప్పన్న అని రాశారు. అప్పుడే అతని అసలు ఇంటి పేరైన బండారు మరుగున పడి తాపీ అని మారిపోయింది. అప్పన్న శ్రీకాకుళంలో మెట్రిక్ పూర్తి చేసి మద్రాసులో వైద్యవిద్య నభ్యసించాడు. అప్పన్న మంచి తెలివితేటలతో డాక్టరు పరీక్షలో ఉత్తీర్ణుడై శ్రీకాకుళానికి తిరిగి వచ్చారు. అప్పన్న భార్య నరసమ్మ. ఈ దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుర్లు కలిసి మొత్తం ఐదు మంది సంతానం. వీరిలో రెండవ వాడు ధర్మారావు.

ధర్మారావు 1887 సంవత్సరంలో సెప్టెంబర్ 19న ప్రస్తుతం ఒరిస్సాలో ఉన్న బెర్హంపూరు (బరంపురం) జన్మించాడు.॥1॥ ఈయనను చిన్నప్పుడు ఢిల్లీరావని కూడా పిలిచేవారు. ఈయన ప్రాథమిక విద్యను విజయనగరం రిప్పన్ స్కూల్లో చదివారు. చిన్నప్పుడు గణితం బాగా చదివేవాడు. మెట్రిక్యులేషన్ విజయవాడలో, పర్లాకిమిడిలో ఎఫ్.ఏ. వరకు చదువుకొని మద్రాసులోని పచ్చయప్ప కళాశాలలో చేరారు. పర్లాకిమిడిలో చదివే రోజులలో వ్యవహారిక భాషావేత్త అయిన గిడుగు రామ్మూర్తి ఈయనకు గురువు. కల్లికోట రాజావారి కళాశాలలో గణిత ఉపాధ్యాయులుగా పనిచేశారు. 1910 ప్రాంతంలో కొందరు మిత్రులతో కలిసి బరంపురంలో వేగుచుక్క గ్రంథమాలను స్థాపించారు. మిత్రులతో కలిసి ఒక సంఘంగా ఏర్పడి అభ్యుదయ వాదం, ప్రజా సమస్యలపై చర్చలు చేసేవారు. కొద్దిగా చిత్రకళ కూడా నేర్చుకున్న ధర్మారావు మిత్రులు వేసే నాటకాలకు రచన, నిర్వహణ, వేషధారణ మొదలైన పనులన్నీ చేసేవారు. మ్యాజిక్ కూడా నేర్చుకుని అప్పుడప్పుడూ ప్రదర్శించేవారు. అమిత బలశాలిగా పేరుగాంచిన కోడి రామ్మూర్తి నాయుడు ఈయనకు వ్యాయామ పంతులు.

వీరి కలం నుండి జాలువారిస వాటిలో దేవాలయాలపై బూతుబొమ్మలెందుకు?, రాలూ రప్పలూ, కొత్తపాళి లాంటి గ్రంథాలున్నాయి. వీరు చేసిన సాహితీ కృషి పలు పురస్కారాలు కూడా వరించాయి. శృంగేరి పీఠాధిపతులు జగద్గురు చంద్రశేఖర భారతీ శంకరాచార్యుల వారి నుండి 1926లో 'ఆంధ్రవిశారద' బిరుదు, అలాగే చేమకూరి వెంకటకవి రచించిన 'విజయవిలాసం' కావ్యానికి చేసిన 'హృదయోల్లాస వ్యాఖ్య'కు 1971లో కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం లభించింది.

## భారతీయ శిల్పకళ విశిష్టత:

'దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?" అనే ఈ గ్రంథం ఆధారంగా భారతీయ శిల్పకళలోని విశిష్టతను పలు రకాలుగా అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా లౌకిక, ఆధ్యాత్మిక సమన్వయం కలిగినదిగా కనిపిస్తుంది. భారతీయ శిల్పకళ విశిష్టత ఏమిటంటే, అది కేవలం దైవ ప్రార్థనకు మాత్రమే పరిమితం కాకుండా, మానవ జీవితంలోని సహజ సిద్ధమైన శృంగారాన్ని కూడా పవిత్రమైన దేవాలయ గోడల మీద చిత్రించింది. ఇది జీవితంలోని అన్ని కోణాలను మతంతో అనుసంధానించే భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది. శిల్పకళ అనేది కేవలం కళాకారుడి ఊహ మాత్రమే కాదు, అది ఆనాటి సమాజంలోని మతపరమైన మార్పులకు చిహ్నం. ముఖ్యంగా తంత్రం, వజ్రయాన బౌద్ధం వంటి మత శాఖల ప్రభావంతో శిల్పకళలో శృంగార కోణం ఎలా పరిణామం చెందిందో వివరిస్తుంది. దేవాలయాలపై ఉండే శిల్పాలు కేవలం అందం కోసం చెక్కినవి కావు. అవి సృష్టికి మూలమైన స్త్రీ-పురుష సంయోగాన్ని లేదా ప్రకృతి-పురుష తత్వాన్ని సూచిస్తాయి. ప్రాచీన భారతీయ శిల్పులు శృంగారాన్ని అసభ్యతగా కాకుండా, సృష్టిలోని ఒక అనివార్యమైన భాగం చూసే విశాల దృక్పథాన్ని కలిగి ఉండేవారని ఈ గ్రంథం ద్వారా తెలుస్తుంది. భారతీయ శిల్పకళ ఆనాటి ప్రజల జీవనశైలి, ఆచార వ్యవహారాలు మరియు సామాజిక కట్టుబాట్లను భవిష్యత్ తరాలకు అందించే ఒక చారిత్రక రికార్డుగా పనిచేస్తుంది.

## దేవాలయాలపై బూతుబొమ్మలు-సామాజిక కారణాలు:

ఈ గ్రంథం భారతీయ దేవాలయాలపై ఉన్న శృంగార శిల్పాలను కేవలం అసభ్యతగా చూడకుండా, వాటి వెనుక ఉన్న సామాజిక, చారిత్రక పరిణామాలను వివరిస్తుంది. తాపీ ధర్మారావు తన పరిశోధన ద్వారా కొన్ని ప్రధాన సామాజిక కారణాలు పేర్కొన్నారు. మధ్యయుగ కాలంలో భారతీయ సమాజంలో తంత్ర మతం, వజ్రయాన బౌద్ధం, సహజయాన వంటి శాఖల ప్రభావం బలంగా ఉండేది. ఈ మత శాఖలు శృంగారాన్ని మోక్షానికి లేదా మహాసుఖం పొందేందుకు ఒక మార్గంగా భావించేవి. ఆనాటి సామాజిక, మతపరమైన విశ్వాసాల ప్రతిబింబంగానే ఈ బొమ్మలు దేవాలయాలపై చోటు చేసుకున్నాయని రచయిత వివరించారు. అలాగే సామాజిక విశ్వాసం కోణంలో చూసినప్పుడు, దేవాలయాల మీద ఇటువంటి బొమ్మలు ఉంటే పిడుగులు పడవని ఆనాటి సమాజంలో ఒక బలమైన నమ్మకం ఉండేది. పిడుగు వజ్రయానానికి చిహ్నమని, శృంగార శిల్పాలు ఆ వజ్రాయుధాన్ని ఆకర్షించకుండా అడ్డుకుంటాయని ప్రజలు నమ్మేవారు. మరొక నమ్మకం దిష్టి నివారణ. సమాజంలో 'దిష్టి' లేదా 'చెడు చూపు' పై ఉన్న నమ్మకం ప్రకారం, దేవాలయం వంటి పవిత్ర నిర్మాణంపై ఇటువంటి వింతైన లేదా ఆశ్చర్యకరమైన శిల్పాలు ఉంటే, చూసేవారి దృష్టి ఆ శిల్పాలపై పడి కట్టడానికి దిష్టి తగలదని భావించేవారు. ఇదే కోవలో ఆలోచించినప్పుడు సృష్టి తత్వం, సంతానోత్పత్తి అనే భావనలు కూడా కలుగుతాయి. ప్రాచీన కాలంలో సంతానోత్పత్తిని ఒక పవిత్రమైన కార్యంలా, సృష్టికి మూలంగా భావించేవారు. స్త్రీ-పురుష సంయోగం ప్రకృతి, పురుష తత్వాల కలయికకు చిహ్నంగా సామాజిక గుర్తింపు పొందింది. ఇక ప్రాచీన భారతీయ సామాజిక వ్యవస్థలో ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే నాలుగు పురుషార్థాలలో 'కామం' ఒక ముఖ్యమైనది. జీవితంలోని ప్రతి

దశను గౌరవించే క్రమంలో శృంగారాన్ని కూడా కళాత్మకంగా ఆలయ గోడలపై మలిచారని పరిశోధనాత్మకంగా తెలియపరిచారు.

## దేవాలయాలపై బూతుబొమ్మలు- చారిత్రక కారణాలు:

ఈ పరిశోధనా గ్రంథంలో దేవాలయాలపై ఉండే శృంగార శిల్పాల వెనుక ఉన్న చారిత్రక కారణాలను లోతుగా విశ్లేషించారు. ముఖ్యంగా మతపరమైన పరిణామం మరియు తంత్ర విద్యల ప్రభావం గురించి పేర్కొనడం జరిగింది. భారతదేశ చరిత్రలో ఒక కాలంలో పాశుపత, కాపాలిక, కాలాముఖ వంటి మత శాఖల ప్రభావం ఎక్కువగా ఉండేది. ఈ శాఖలు శృంగారాన్ని ఒక మతపరమైన ప్రక్రియగా లేదా సిద్ధి పొందే మార్గంగా భావించేవి. ఈ ఆచారాల ప్రభావం వల్లే దేవాలయాల గోడలపై ఇటువంటి శిల్పాలు చోటు చేసుకున్నాయని రచయిత వివరించారు. బౌద్ధమతం క్రమంగా క్షీణించి వజ్రయానంగా మారినప్పుడు, అందులో 'మహాసుఖం' అనే భావన ప్రవేశించింది. స్త్రీ-పురుష సంయోగం ద్వారా మోక్షం పొందవచ్చనే ఈ తాంత్రిక బౌద్ధ సిద్ధాంతాలు కాలక్రమేణా హిందూ ధర్మంలోకి కూడా ప్రవేశించి, శిల్పకళలో ప్రతిబింబించాయని పేర్కొన్నారు. చారిత్రక పరంగా భారతీయ సమాజం ధర్మ, అర్థ, కామ, మోక్షాలను సమతుల్యంగా భావించేది. దేవాలయాలు సామాజిక విద్యా కేంద్రాలుగా ఉన్న ఆ రోజుల్లో, జీవితంలోని 'కామం' అనే పురుషార్థం పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో వీటిని చెక్కేవారు. ప్రాచీన భారతీయ శిల్ప శాస్త్రాల ప్రకారం 'మిథునం' అనేది ఒక శుభప్రదమైన చిహ్నంగా పరిగణించబడేది. పూర్వ కాలంలో నూతన భవనాలు లేదా పవిత్ర కట్టడాల మీద ఇటువంటి బొమ్మలు ఉండటం వల్ల దుష్టశక్తులు దరిచేరవని, ఆ కట్టడానికి రక్షణ ఉంటుందని చారిత్రక విశ్వాసం ఉండేది. కాలక్రమేణా విదేశీ దాడులు, ఇతర సామాజిక కారణాల వల్ల శృంగారం పట్ల సమాజంలో సంకోచం పెరిగిందని, కానీ పూర్వం అది జీవితంలో ఒక సహజమైన భాగంగా ఉండేదని ఈ గ్రంథంలో చారిత్రక ఆధారాలతో నిరూపించే ప్రయత్నం చేశారు. ఈ గ్రంథం దేవాలయ శిల్పకళను కేవలం మతపరమైన కోణంలోనే కాకుండా, ఆనాటి సామాజిక, చారిత్రక గమనాన్ని అర్థం చేసుకునే ఒక 'చారిత్రక దర్పణం'గా నిలుస్తుంది.

## దేవాలయాలపై బూతుబొమ్మలు- మత కారణాలు:

తాపీ ధర్మరావు గారు "దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?" అనే గ్రంథంలో దేవాలయాలపై శృంగార శిల్పాలు ఉండటానికి గల మతపరమైన కారణాలను కూడా విశ్లేషించారు. మధ్యయుగ కాలంలో భారతదేశంలో తాంత్రిక మతం ప్రభావం బలంగా ఉండేది. కాపాలిక, కాలాముఖ, పాశుపత వంటి మత శాఖలు శృంగారాన్ని ఒక మతపరమైన ఆచారంగా భావించేవి. వారి విశ్వాసం ప్రకారం, సంయోగం ద్వారా మానవుడు అత్యున్నతమైన ఆధ్యాత్మిక స్థితిని లేదా 'సిద్ధి'ని పొందవచ్చు. ఈ తాంత్రిక ఆచారాల ప్రతిరూపాలే ఆలయ గోడలపై శిల్పాలుగా వెలిశాయని రచయిత తన అభిప్రాయాన్ని వెల్లడించడం చూడొచ్చు. బౌద్ధమతంలో తర్వాతి కాలంలో వచ్చిన వజ్రయాన శాఖలో ఉండే భావన కూడా దీనికి కారణంగా పేర్కొన్నారు. స్త్రీ-పురుష

సంయోగాన్ని ప్రజ్ఞ మరియు ఉపాయాల కలయికగా, అది నిర్వాణానికి దారితీసే మార్గంగా వారు విశ్వసించేవారు. ఈ బౌద్ధ తాంత్రిక ధోరణులు హిందూ ఆలయ శిల్పకళపై కూడా తమ ముద్ర వేశాయని బహుశా అందకే ఈ బొమ్మలుండేవని అభిప్రాయపడటం గమనించవచ్చు. మతపరంగా ప్రపంచం అనేది స్త్రీ మరియు పురుష శక్తులు కలయిక వల్ల ఏర్పడిందని భావిస్తారు. శివ-శక్తుల సంయోగాన్ని సృష్టికి మూలంగా చూసే మతపరమైన గౌరవం వల్లనే, దేవాలయాల వంటి పవిత్ర ప్రదేశాలలో శృంగార శిల్పాలను చెక్కడం అసభ్యంగా కాకుండా, సృష్టికి నిదర్శనంగా భావించబడింది. హిందూ మత ధర్మంలో 'కామం' కూడా ఒకటి. మోక్షం పొందాలంటే జీవితంలోని అన్ని దశలను, ముఖ్యంగా గృహస్థాశ్రమంలోని శృంగారాన్ని కూడా ఒక ధర్మబద్ధమైన ప్రక్రియగా స్వీకరించాలని మతం బోధించేది. ఈ సామాజిక-మతపరమైన అవగాహనను కల్పించడానికి వీటిని దేవాలయాలపై ఉంచేవారని పేర్కొన్నారు. అంతేకాదు, ప్రాచీన మత గ్రంథాలు, శిల్ప శాస్త్రాల ప్రకారం, మిథున శిల్పాలు ఉన్న చోట దుష్టశక్తులు ప్రవేశించలేవని, అవి దేవాలయానికి రక్షణగా మరియు మంగళకరంగా ఉంటాయని మత విశ్వాసంలో భాగంగా నమ్మేవారని, అందుకనే దేవాలయాలపై భూతుబొమ్మలు వెలిశాయని వీరి ఉద్దేశంగా అర్థం చేసుకోవచ్చు.

**కళాకారుల మనస్తత్వాలు:**

తాపీ ధర్మరావు గారు "దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?" అనే గ్రంథం ద్వారా ఆనాటి కాలంలోని కళాకారుల (శిల్పుల) మనస్తత్వాన్ని మరియు వారి ఆలోచనా దృక్పథాన్ని కూడా విశ్లేషించారు. జీవితాన్ని సమగ్రంగా చూడటం వీరి మనస్తత్వంలో భాగమన్నారు. ఆనాటి కళాకారులు జీవితాన్ని ముక్కలు ముక్కలుగా కాకుండా ఒక సమగ్ర రూపంగా చూశారు. వారి దృష్టిలో శృంగారం అనేది అసహ్యించుకోవలసిన విషయం కాదు, అది మానవ జీవితంలోని చతుర్విధ పురుషార్థాలలో ఒక ప్రధాన భాగం. అందుకే వారు దేవాలయ గోడలపై దైవ రూపాలతో పాటు శృంగార రూపాలను కూడా అంతే కళాత్మకంగా మలిచారు. ఆధ్యాత్మికత మరియు భౌతికత మధ్య సమన్వయంగా వీరి మనస్తత్వాన్ని అంచనా వేయొచ్చు. కళాకారులు భౌతికమైన సంయోగాన్ని ఆధ్యాత్మిక ఉన్నతికి చిహ్నంగా భావించే మనస్తత్వాన్ని కలిగి ఉండేవారు. ముఖ్యంగా తంత్ర మరియు వజ్రయాన సిద్ధాంతాల ప్రభావంతో, స్త్రీ-పురుష సంయోగం అనేది పరమాత్మతో కలిసే స్థితికి నిదర్శనమని వారు నమ్మేవారు. ఈ తాత్విక చింతన వారి శిల్పకళలో ప్రతిబింబించింది. అలాగే కళాకారులు కేవలం అందం కోసం మాత్రమే ఈ బొమ్మలను చెక్కలేదు. దేవాలయానికి పిడుగుల నుండి రక్షణ కల్పించడానికని, లేదా చెడు దృష్టి నుండి కట్టడాన్ని కాపాడడానికని ఆనాటి సమాజంలో ఉన్న బలమైన నమ్మకాలకు వారు శిల్ప రూపం ఇచ్చారు. అంటే, వారి కళ వెనుక ఒక సామాజిక రక్షణ కవచం ఉందనే భావన ఉండేది. అంతేకాకుండా నిర్భయమైన సృజనాత్మకత వీరి అభిమతం. నాటి కళాకారులకు నేటి ఆధునిక సమాజంలో ఉన్నటువంటి సంకోచాలు లేదా 'బూతు' అనే భయం ఉండేది కాదు. ప్రకృతిలోని సృష్టి కార్యాన్ని పవిత్రంగా భావించే విశాల హృదయం వారిది. అందుకే వారు ఎంతో ధైర్యంగా, సహజంగా మానవ శరీర సౌందర్యాన్ని, శృంగార చేష్టలను శిల్పకళలో నిక్షిప్తం చేశారు. ఇంకా చెప్పాలంటే విద్యా ప్రదాతలుగా కళాకారులు ఉండేవారని

పేర్కొన్నారు. దేవాలయాలు ఆ కాలంలో సామాజిక కేంద్రాలుగా ఉండేవి. కళాకారులు తమ శిల్పాల ద్వారా సామాన్యులకు జీవితంలోని వివిధ దశలను, ధర్మాలను మరియు ప్రాథమిక జీవన సూత్రాలను బోధించే 'గురువుల' మనస్తత్వంతో పనిచేశారు. ఈ విధంగా తాపీ ధర్మరావు గారు వెలికితీసిన కళాకారుల మనస్తత్వ విశ్లేషణ గమనిస్తే ప్రతీది సమాజంతో మమేకమై ఉండేదని, సమాజంలోని అంశాలే శిల్పాలుగా చేసుకుని వాని నైపుణ్యాన్ని ప్రదర్శించేవారని తెలుస్తుంది.

**ముగింపు:**

ఈ గ్రంథాన్ని పరిశీలించాక పలు అంశాలు ద్యోతకమయ్యాయి. ముఖ్యంగా చారిత్రక సాక్ష్యంగా గుర్తించడం కనిపించింది. దేవాలయాల మీద ఉన్న శృంగార శిల్పాలు కేవలం అసభ్యత లేదా అశ్లీలతను ప్రదర్శించడానికి ఉద్దేశించినవి కావని, అవి భారతదేశంలోని ఒక నిర్దిష్ట కాలానికి చెందిన సామాజిక, మతపరమైన పరిణామ క్రమానికి చారిత్రక సాక్ష్యాలని రచయిత ముగించడం విశేషంగా చెప్పుకోవచ్చు. ఈ శిల్పాలను చూసి ఆధునిక సమాజం సంకోచించవలసిన అవసరం లేదని, వీటిని ఒక శాస్త్రీయ మరియు చారిత్రక దృక్పథంతో అర్థం చేసుకోవాలని ఆయన సూచించారు. మన పూర్వీకుల ఆలోచనా విధానం, వారి మత విశ్వాసాలు కాలక్రమేణా ఎలా మారుతూ వచ్చాయో తెలుసుకోవడానికి ఇవి దోహదపడతాయి. పిడుగులు పడకుండా ఉండటానికని లేదా భక్తుల ఇంద్రియ నిగ్రహాన్ని పరీక్షించడానికని ప్రచారంలో ఉన్న వివిధ కారణాలను విశ్లేషించి, అసలైన కారణం ఆనాటి తాంత్రిక మత సిద్ధాంతాల్లో ఉందని ఆయన స్పష్టం చేయడం కూడా అంగీకారంగా ఉందనిపించింది. భారతీయ శిల్పకళా సంపదలో ఇవి ఒక అంతర్భాగమని, వీటి వెనుక ఉన్న నిగూఢార్థాలను తెలుసుకోవడం ద్వారా మన సంస్కృతిని మరింత లోతుగా అర్థం చేసుకోవచ్చని రచయిత ఈ గ్రంథాన్ని ముగించడంలో రచయిత ఉద్దేశం చాలా స్పష్టంగా ఉంది.

**ఆధార గ్రంథాలు:**

1.ధర్యారావు, తాపీ: దేవాలయాలపై బూతుబొమ్మలెందుకు?(అయిదవ కూర్పు), విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్డు, విజయవాడ`2, 1975.

2.శ్రీ పరబ్రహ్మతీర్థ, కోలవెన్ను: జగచ్ఛిల్పము(ప్ర.ము)ఆంధ్రవిశ్వకళాపరిషత్, విశాఖపట్నం,1965.

3.శ్రీ సుబ్రహ్మణ్యకవి, స్వర్ణ : నిరంకుశోపాఖ్యానము(సుధా తరంగిణి వ్యాఖ్యానం), నాగార్జున ప్రెస్, నిడుబ్రోలు,1951.

**Citation:** బంటు ప్రసాదరావు 2025. "తాపీ ధర్మారావుగారి 'దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు?' -పరామర్శ". International Journal of Academic Research, 12(3): 124-129.

**Copyright:** ©2025 బంటు ప్రసాదరావు. This is an open-access article distributed under the terms of the Creative Commons Attribution License (https://creativecommons.org/licenses/by/4.0/), which permits unrestricted use, distribution, and reproduction in any medium, provided the original author and source are credited.